- ఎన్సీపీ-శరద్ చంద్ర పవార్ కొత్త పార్టీ
- బెంగాల్‌లో బడికి సెలవు కోసం విద్యార్థి హత్య
- పాక్‌లో బాంబుల మోత.. 30 మంది మృతి
- యూఏఈలో అతిపెద్ద హిందూ ఆలయం
- హైదరాబాద్‌లో డ్రోన్ పోర్టు ఏర్పాటు!


..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

క్యాన్సర్‌పై దివ్యాస్త్రం!

కార్-టీ సెల్ థెరపీతో క్యాన్సర్ ఖతం

ఈ థెరపీతో క్యాన్సర్‌ను జయించిన తొలి పేషెంట్‌గా ఢిల్లీ వాసి గుప్తా > 7


గురువారం THURSDAY 8.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 224 ‖ వెల (Price) రూ.6.50


త్రయోదశి

గురువారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 6-14. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి ఉదయం 11-17 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ రాత్రి 2-14 వరకు. వర్జ్యం: ఉదయం 11-50 నుంచి పగలు 1-17 వరకు, పునర్ వర్జ్యం తెల్లవారుజామున 5-47 నుంచి మర్నాడు ఉదయం 7-11 వరకు. రాహుకాలం: పగలు 1-56 నుంచి పగలు 3-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-35 నుంచి ఉదయం 11-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-10 నుంచి పగలు 3-56 వరకు. అమృతకాలం: రాత్రి 8-28 నుంచి రాత్రి 9-54 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# సీఎం రేవంత్ కనుసన్నల్లోనే..!

*రాష్ట్ర సాగునీటి రంగానికి భారీ కుదుపు!*

*ఇరిగేషన్ శాఖలో ప్రభుత్వం భారీ మార్పులకు దిగింది. ఇంజినీర్ ఇన్ చీఫ్ (రామగుండం) ఎన్ వెంకటేశ్వర్లును సర్వీస్‌నుంచి తొలగించింది. మరో ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌రావును రాజీనామా చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాగునీటి వివాదాలు చుట్టుముడుతున్నవేళ తనపై పడిన మరకల్ని తుడిపేసుకునేందుకు రేవంత్ సర్కారు అధికారులను బలిపెడుతున్నట్టే ఉన్నది!*

*ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించనే లేదన్నారు.. ఇరిగేషన్ అధికారులు తప్పేమీ చేయలేదన్నారు.. అంతలోనే ఉన్నతాధికారులపై చర్యలు మొదలయ్యాయి! ప్రభుత్వం తప్పు చేసి నెపాన్ని అధికారుల మీదికి నెట్టే ప్రయత్నం చేస్తున్నదా? లేక అధికారులతోనే అన్నీ చేయించి.. వివాదమయ్యాక వారిని వదిలించుకుంటున్నదా? ఇప్పుడు రాష్ట్ర అధికార యంత్రాంగంలో దీనిపైనే వాడీవేడీ చర్చ సాగుతున్నది.*

నేటినుంచి అసెంబ్లీ ప్రారంభమవుతున్నది. కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారం సభను కుదిపేయనున్నది. ఈ దశలో నీటిపారుదలశాఖకు సంబంధించిన తాజా పరిణామాలు కీలకంగా మారాయి. అధికారులపై చర్యలతో ప్రాజెక్టుల అప్పగింతలో తప్పు జరిగిందని రేవంత్ సర్కారు పరోక్షంగా అంగీకరించినట్టయ్యింది.

## నేటి నుంచి అసెంబ్లీ



## ఇరిగేషన్ ఈఎన్సీ మురళీధర్‌రావు రాజీనామాకు ఆదేశం

## సాగునీటి శాఖలో భారీ మార్పులు

- సర్వీస్ నుంచి వెంకటేశ్వర్లు తొలగింపు
- సర్కారు నిర్వాకానికి అధికారుల బలి
- కేఆర్‌ఎంబీ నుంచి దృష్టి మరల్చేందుకేనా!

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర నీటిపారుదల శాఖలో ఇద్దరు ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ)లపై చర్యలకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈఎన్సీ (రామగుండం) ఎన్ వెంకటేశ్వర్లును సర్వీస్ నుంచి తొలగించింది. ఈఎన్సీ మురళీధర్‌ను రాజీనామా చేయాల్సిందిగా ఆదేశించింది. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మేడిగడ్డ బరాజ్‌పై > 12వ పేజీలో

## కృష్ణా ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగింత

### మంత్రి ఉత్తమ్‌కు తెలియకుండానే 'కృష్ణార్పణం'

### మంత్రి ఆదేశాలు బేఖాతరు చేసిన ఈఎన్సీ



- కొడంగల్ లిఫ్టు సమీక్షపైనా ఉత్తమ్‌కు అందని సమాచారం
- ప్రచారానికి బలం చేకూర్చేలా కేంద్రం, ఈఎన్సీ తీరు
- మినిట్స్ వచ్చిన పది రోజులకు ఒప్పకోబోమని సర్కారు లేఖ
- ఢిల్లీలో అంగీకారం తర్వాత 17 రోజులకు సీఎం ప్రెస్‌మీట్
- అంతలోనే తెరపైకి మురళీధర్, వెంకటేశ్వర్ల రాజీనామాలు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): 'ప్రభుత్వ నిర్ణయాలనే అధికారాలు అమలు చేస్తరు. నిర్ణయాలు చేయటం ప్రభుత్వం బాధ్యత. అమలు చేసేది అధికారుల బాధ్యత. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడమే అధికారుల పని. వారి సొంత నిర్ణయాలు అమలు చేయడం కుదరదు'. ఇదీ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పిన మాట. గత నెల 17న ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి సమావేశం, ఈ నెల ఒకటో తేదీన జలసౌధలో కృష్ణా బోర్డు సమావేశం.. ఈ రెండింటిలోనూ తెలంగాణ నీటిపారుదల > 12వ పేజీలో

**ప్రాజెక్టులు అప్పగించలేదు.. మరోసారి ప్రకటించిన ఉత్తమ్** > 12



*బీఆర్‌ఎస్ బహిరంగ సభకు అనుమతించాలని కోరుతూ నల్లగొండ జిల్లా ఎస్పీ చందనాదీప్తికి వినతిపత్రం అందజేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్ తదితరులు*

## బీఆర్‌ఎస్ సభకు విస్తృత ఏర్పాట్లు

- నార్కట్‌పల్లి-అద్దంకి హైవే పక్కనే స్థలం ఎంపిక
- సభా స్థలాన్ని పరిశీలించిన జగదీశ్‌రెడ్డి, ఇతర నేతలు
- సభకు అనుమతి కోసం ఎస్పీ చందనాదీప్తికి వినతి
- నిబంధనల మేరకు పరిశీలించి నిర్ణయం: ఎస్పీ
- కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు: జగదీశ్‌రెడ్డి




నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి7(నమస్తే తెలంగాణ): కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించటాన్ని నిరసిస్తూ తలపెట్టిన బహిరంగ సభకు బీఆర్‌ఎస్ ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఈ నెల 13న నిర్వహించనున్న సభ కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసింది. నల్లగొండ పట్టణ శివారులోని మర్రిగూడ బైపాస్ వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి హైవేకి ఆనుకుని ఉన్న విశాలమైన స్థలంలో సభను > 2వ పేజీలో



## కేజ్రీవాల్‌కు కోర్టు తాఖీదు

ఈడీ ఫిర్యాదుపై స్పందించిన ఢిల్లీ కోర్టు

17న తమ ఎదుట హాజరుకావాలని ఆదేశం > 7



## అమెజాన్‌లో మళ్లీ ఉద్యోగుల కోత!

ఫార్మసీ, వన్ మెడికల్ విభాగాల్లో వందలాది మంది తొలగింపు > 7

## పరీక్షల వేళ స్నాక్స్ బంద్


తొమ్మిది కోట్లతో స్నాక్స్ అందించిన కేసీఆర్ సర్కారు > 10

కాంగ్రెస్ సర్కారు ఎగనామం

## ఉత్తరాఖండ్‌లో యూసీసీ

అసెంబ్లీ ఆమోదం

ఉమ్మడి పౌరస్మృతి అమలు చేసే తొలి రాష్ట్రం > 7



- **వేరుశనగ.. పోరు సెగ!!**



*నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో వేరుశనగలను రోడ్డుపై కుప్పగా పోసి.. వాటికి నిప్పుపెట్టి నిరసన తెలుపుతున్న అచ్చంపేట, ఉప్పునుంతల మండలాల రైతులు. వివిధ గ్రామాలకు చెందిన 421 మంది రైతులు బుధవారం వేరుశనగను విక్రయించేందుకు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌కు రాగా.. ఒక్కరోజుకే ధర భారీగా పడిపోయింది. దీంతో రైతులు తొలుత మార్కెట్ కార్యాలయం వద్ద బైఠాయించి, ఆపై అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని తమ పంటకు నిప్పు పెట్టి నిరసన తెలిపారు*

## మరో ఆటోడ్రైవర్ ఆత్మహత్య

- ఉచిత బస్సు పథకంతో కరువైన ఉపాధి
- అప్పులు భారమై కరుణాకర్ బలవన్మరణం
- కుటుంబ పెద్ద మరణంతో బోరుమన్న భార్య
- కరీంనగర్ జిల్లా కేంద్రంలో విషాద ఘటన
- 60 రోజుల్లో 21కి చేరిన డ్రైవర్ల మరణాలు



రాంనగర్(కరీంనగర్), ఫిబ్రవరి 7: కాంగ్రెస్ సర్కారు మహిళల కోసం తెచ్చిన ఆర్టీసీ ఉచిత ప్రయాణం అతడికి శాపమైంది. ఉపాధి దూరమై, తెచ్చిన అప్పులు పెరిగిపోయి దిక్కుతోచని స్థితిలో ఓ ఆటోడ్రైవర్ ఉసురు తీసుకున్నాడు. కిస్తీలు కట్టలేక, కుటుంబాన్ని పోషించుకోలేక పురుగులమందు తాగి ఆత్మహత్యకు ఒడిగట్టాడు. ఈ ఘటన బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కల్లేపల్లికి చెందిన బుర్ర కరుణాకర్ (44) కొన్నేండ్ల కిందట కరీంనగర్‌కు వచ్చి స్థిరపడ్డాడు. రాంనగర్‌లో > 13వ పేజీలో

## --: కేసీఆర్ కొలువులు.. కాంగ్రెస్ కాగితాలు :--



*సింగరేణి జాబ్‌మేళాలో441 మందికి కారుణ్య నియామక పత్రాలు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. కేసీఆర్ సర్కార్ హయాంలో ఈ నియామకాలకు అనుమతినిచ్చింది*



*ఆర్టీసీలో 1,700 మంది కారుణ్య నియామకాలకు పూర్వ బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు 80 మంది కానిస్టేబుల్స్‌గా నియమితులయ్యారు. హైదరాబాద్ కొండాపూర్‌లో బుధవారం వీరి పాసింగ్‌ఔట్ పరేడ్ నిర్వహించారు*

**60 సరే.. 2 లక్షల ఉద్యోగాల సంగతేంది?**

ప్రభుత్వ శాఖల్లో ఎన్ని ఖాళీలున్నాయో ప్రకటించండి

మల్టీ జోనల్, జోనల్ విధానాన్ని మార్చొద్దు: వినోద్ > 2

**గ్రూప్-1 ఉద్యోగాలకు వయోపరిమితి పెంపు**

రెండేండ్లు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన > 10


సింగరేణిలో 441 మందికి ఉద్యోగ నియామకపత్రాల అందజేత

## మార్పు మొదలైంది!

- *రాష్ట్రంలో కరెంటు కోతలపై హరీశ్*
- *బీఆర్‌ఎస్ జనగామ సభలో కరెంటు కోత*
- *ఆయన ప్రసంగిస్తుండగా 2 సార్లు కట్*
- *పగలబడి నవ్విన బీఆర్‌ఎస్ కార్యకర్తలు*



*జనగామ, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): తమను గెలిపిస్తే రాష్ట్రంలో సమూల మార్పులు తీసుకొస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిజంగానే 'మార్పులు' కనిపిస్తున్నాయి. ముఖ్యంగా విద్యుత్తు విషయంలో ప్రజలకు 'మార్పు' స్పష్టంగా కనిపిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో కనురెప్ప మూసి తెరిచేంత సమయం కూడా పోని కరెంటు ఇప్పుడు పదేపదే పోతూ మార్పును కండ్లకు కట్టినట్టు చూపిస్తున్నది. బీఆర్‌ఎస్ జనగామ నియోజకవర్గస్థాయి సమావేశంలో ఇది మరోమారు గోచరమైంది. మాజీ మంత్రి హరీశ్‌రావు విద్యుత్తు కోతల* > 2వ పేజీలో



## సాయం చేస్తాం

- హైదరాబాద్ విద్యార్థికి భారత కాన్సులేట్ హామీ
- మమ్మల్ని అమెరికా పంపండి: బాధిత కుటుంబం
- కేంద్ర మంత్రి జైశంకర్‌కు బాధితుడి భార్య లేఖ
- తెలుగు విద్యార్థులపై దాడి అమానుషం: సీఎం

*మేడిపండు చూడ మేలిమై ఉండు..పొట్ట విప్పి చూడ పురుగులుండు అన్నట్టు.. అగ్రరాజ్యమైన అమెరికాలో అడుగడుగునా అనాగరికత రాజ్యమేలుతున్నది. దారి దోపిడీలు, దాడులు, కాల్పులు నిత్యకృత్యాలయ్యాయి. ఉన్నత చదువుల కోసమో.. ఉద్యోగాల కోసమో అమెరికా బాట పట్టిన మన భారతీయులే టార్గెట్‌గా ఇటీవల దాడులు పెరిగిపోతున్నాయి. అమెరికా వెళ్లే భారతీయులకు విదేశాంగ శాఖ కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తాజాగా జరిగిన దాడి నిరూపిస్తున్నది.*

> 13

## కాంగ్రెస్‌కు 40 సీట్లలోపే

- కనీసం ఆ స్థానాలైనా గెలవాలని కోరుకుంటున్నా
- కాలం చెల్లిన కాంగ్రెస్.. విధానాలకు గ్యారెంటీ లేదు
- దళితులు, ఆదివాసీలు, బలహీన వర్గాలకు వ్యతిరేకి
- రిజర్వేషన్లకు హస్తం పార్టీ ఎప్పుడూ బద్ధ వ్యతిరేకమే
- కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: పార్లమెంట్ వేదికగా కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ హస్తం పార్టీ లక్ష్యంగా విమర్శలు ఎక్కుపెట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 40 సీట్లు గెలుచుకోవడం కూడా అనుమానమేనంటూ ఇటీవల పశ్చిమబెంగాల్ సీఎం మమత చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ > 7వ పేజీలో